భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీల్ అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నెం.2256/2024

[@ SLP [CRL] NO.15690/2023]

రాజీవ్ లఖన్పాల్
@రాజీవ్ సత్పాల్ లఖన్పాల్
@రాజీవ్ లఖన్పాల్ మరియు ఇంకొకరు .... పిటిషనర్ (లు)

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు. .........ప్రతివాది (లు)

ఉత్తర్వు

అనుమతి మంజూరు చేయబడింది.

మేము లుక్-అవుట్ సర్క్యులర్ రద్దు చేయబడిన తర్వాత ఎటువంటి షరతులు విధించలేమని అప్పీలుదారు తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సమర్పించిన వాదనతో ఏకీభవిస్తున్నాము.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వివాదాస్పద ఆదేశాలు త్రోసిపుచ్చడమైనది.

ఏదేమైనా, కొనసాగుతున్న విచారణలో అప్పీలుదారు సహకారానికి సంబంధించి ప్రతివాది No.6/ఫిర్యాదు దారు తరపు న్యాయవాది చేసిన సమర్పణలలో కొంత బలాన్ని మేము కనుగొన్నాము.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, విచారణ సజావుగా సాగడానికి వీలుగా విచారణ న్యాయస్థానం అటువంటి షరతును విధించే స్వేచ్ఛ కలిగి ఉంటుంది.

ఈ విషయంలో తగు విధముగా ఆదేశాల కోసం విచారణ న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి ప్రతివాది No.6/ఫిర్యాదు దారుకు కూడా స్వేచ్ఛ మంజూరు చేయబడింది.

పైన పేర్కొన్న పరిశీలనలతో అప్పీల్ పరిష్కరించబడింది.

……న్యాయమూర్తి [ఎమ్.ఎమ్.సుంద్రేష్]

……న్యాయమూర్తి [ఎస్.వి.ఎన్.భట్టి]

న్యూ ఢిల్లీ;

ఏప్రిల్ 23, 2024.